## జీవితంలో యోగా ప్రధానమైంది

- సెకండ్ మెజిస్ట్రేట్ శేషతల్ప సాయి



యోగాసనాలు వేస్తున్న స్థానిక ప్రజలు

రుద్రూర్, జూన్ 15 : మానవ జీవితంలో యోగా ప్రధానమైందని బోధన్ సెకండ్ మెజిస్ట్రేట్ శేషతల్ప సాయి అన్నారు. రుద్రూర్ మండలం అక్బర్‌నగర్ గ్రామంలోని సంస్కార్ ప్రకృతి ఆశ్రమంలో ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతిఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమ ఫౌండర్ రామ కృష్ణ, యోగా మాస్టర్ సాయిలు, ప్రముఖ వ్యాపారవేత్త బచ్చు రాము, సత్యనారాయణ, ఆరోగ్య సాధకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్యసమాజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి మృతి



సమత (ఫైల్)

సుభాష్‌నగర్, జూన్ 15 : జిల్లా కేంద్రంలోని ఆర్య సమాజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా సేవ లందించిన సమత ఆదివారం ఉదయం కన్నుమూ శారు. ఆర్యసమాజ్ పాఠశాల ఏర్పాటులో ఆమె కీలక పాత్ర పోషించారు. 33 సంవత్సరాల పాటు ఆర్యస మాజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందించారు. వేలాది ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొని, ధార్మిక సందేశాలు ఇచ్చి భక్తి వికాసా నికి కృషి చేశారు. భక్తిగీతాలను రచించి గానం చేశారు. అనేక ఆర్యయ జ్ఞాలను నిర్వహించారు. ఆమె మృతికి శిష్యులు, ఆర్యసమాజ్ ప్రతిని ధులు సంతాపం ప్రకటించారు.

## గౌడ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న గౌడ సంఘం ప్రతినిధులు

ఖలీల్‌వాడి, జూన్ 15 : పదోతరగతి, ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధిం చిన గౌడ కుల విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవ న్‌లో సన్మాన కార్య క్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా గౌడ్స్ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయాగౌడ్ హాజరై మాట్లాడారు. గౌడ విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీని వాస్‌గౌడ్, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్యగౌడ్, సత్యా గౌడ్, వెంకటేశ్‌గౌడ్, నందిపేట్ మండల్ గౌడ యువజన సంఘం అధ్య క్షుడు సతీశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

### బంగారు నగలు, నగదు, ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్ చోరీ



చోరీ జరిగిన ఇంట్లో చిందర వందరగా పడిఉన్న వస్తువులు

వినాయక్‌నగర్, జూన్ 15 : జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడి విలు వైన వస్తువులను దోచుకుపోయారు. వినాయకనగర్‌లోని ఓ సూపర్ మార్కెట్ పక్క గలీలో ఉండే వ్యాపారి బచ్చు ప్రసాద్ రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి షిర్డీ దైవ దర్శ నానికి వెళ్లినట్లు తెలిసింది. తాళం వేసి ఉండడాన్ని గమనించిన దుండగులు శనివారం రాత్రి ప్రధాన డోర్ తాళం ధ్వంసం చేసి, 12 తులాల బంగారు నగలు, రూ.10 వేల నగదుతో పాటు ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌ను చోరీచేశారు. ఆదివారం ఉదయం తాళం ధ్వంసం చేసి ఉండడాన్ని గమనించిన స్థానికులు బచ్చు ప్రసాద్‌కు సమా చారం అందించారు. నగర సీఐ శ్రీనివాస్ రాజ్, ఎస్సై-2 ఉదయ్ కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. చోరీ జరిగిన ఇంటి పరి సర ప్రాంతాల్లో బైక్‌పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగి నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిసింది.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో రుద్రూర్ విద్యార్థులకు గోల్డ్ మెడల్



ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయిని

రుద్రూర్ జూన్ 15 : రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో రుద్రూర్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గోల్డ్‌మెడల్ సాధించినట్లు ఎంఈవో, పాఠశాల హెచ్ఎం కట్ట శ్రీనివాస్ ఆది వారం తెలిపారు. ఈనెల 14న హైదరాబాద్‌లోని యాకాత్‌పు రలో అండర్ -15 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ రుద్రూర్ బాలుర పాఠశా లకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. పదోతరగతి చదువు తున్న సువాణి గోల్డ్‌మెడల్ సాధించగా, తొమ్మిదో తరగతి చదు వుతున్న అభిరాజ్ సిల్వర్ మెడల్, పదో తరగతి చదువుతున్న విజ యశ్రీ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వివరించారు. రాష్ట్రస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన సువాణి పుణెలో నిర్వహించనున్న జాతీ యస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు ఆదివారం అభినందించారు.



పదోతరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అభినందించి, చెక్కులు అంద జేశారు. ఈ కార్యక్రమం జిల్లాకేంద్రంలోని బస్వాగార్డెన్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీ సాయిచైతన్య హాజరై.. తెలంగాణలోని 11 జిల్లాలకు చెందిన 200 మంది విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున ట్రస్ట్ చైర్మన్, డైరెక్టర్లతో కలిసి చెక్కులు అందజేశారు. - ఖలీల్‌వాడి, జూన్ 15

## 'ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి'

ధర్పల్లి, జూన్ 15 : ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న మావోయిస్టుల హత్యాకాం డను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయా లని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరుపాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భీమ్‌గల్ సబ్‌డివిజన్ కార్యదర్శి బాలయ్య, ఏఐకేఎంఎస్ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి కారల్‌మార్క్స్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 17 నెలల్లో ఆపరేషన్ కగార్ పేరిట 540 మంది మావోయిస్టులను హతమార్చిం దని తెలిపారు. దీనిని నిరసిస్తూ ఈనెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించనున్నామని, విజయ వంతం చేయాలని కోరారు.

## శ్రీశ్రీకి ఘన నివాళి

సుభాష్‌నగర్, జూన్ 15 : నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న పెన్షనర్ భవ న్‌లో శ్రీశ్రీ 42వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. కవులు, రచయితలు, సాహితీ అభిమానులు సిర్పలింగం, కోనేరు సాయికుమార్, ఈసీఈబీ కార్య దర్శి బి.సీతయ్య తదితరులు శ్రీశ్రీ చిత్రపటానికి నివాళులర్పించారు. తెలుగు సాహిత్యానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన ఘనత శ్రీశ్రీకి దక్కిందన్నారు.

## సుద్దులం వాసికి దళితరత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న దోడ చంద్రకాంత్

డిచ్‌పల్లి, జూన్ 15 : మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు దోడ చంద్రకాంత్ హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో దళితరత్న అవార్డును అందుకున్నారు. అవార్డును రాష్ట్ర మాల సంఘాల చైర్మన్ చెరుకు రామచందర్ అందజేశారు. కార్యక్రమంలో సఖి గంగాధర్, మాలమహానాడు మండల అధ్యక్షుడు దోడ భూషణ్, నాయకులు చంద్రశేఖర్, లక్‌పతి, దోడ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు



నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న తైక్వాండో అసోసియేషన్ ప్రతినిధులు

కంఠేశ్వర్, జూన్ 15 : తైక్వాండో అసోసియేషన్ జిల్లా నూతన కార్య వర్గాన్ని తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ప్రధా నకార్యదర్శి మీర్ వాహజ్ అలీ సమక్షంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ తమ సంఘానికి గుర్తింపునిచ్చిందని, తైక్వాండో క్రీడా రంగ అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎల క్షన్ ఆఫీసర్‌గా ఫుట్‌బాల్ కోచ్ జి.నాగరాజు, ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్‌గా అబ్దుల్ ఉమర్ వ్యవహరించారు. జిల్లా చైర్మన్‌గా డాక్టర్ రమేశ్ పవార్, అధ్యక్షుడిగా మహ్మద్ అజ్మత్‌ఖాన్, ప్రధాన కార్యదర్శిగా వినోద్‌నాయక్, కోశాధికారిగా వినోద్, ఉపాధ్యక్షులుగా వాగ్మారే సుభాష్, శ్యామ్, మంజునాథ్, వినోద్‌రెడ్డి, రాము, సంయుక్త కార్య దర్శులుగా ప్రశాంత్ కుమార్, బుచ్చన్న, మురళి, వినోద్, ప్రవీణ్, సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## లయన్స్ యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ చైర్మన్‌గా జీల్కార్ విజయానంద్



విజయానంద్‌ను అభినందిస్తున్న లయన్స్ ప్రతినిధులు

కంఠేశ్వర్, జూన్ 15 : హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320-డీ ప్రిలిమినరీ క్యాబినెట్ సమావేశంలో లయన్స్ గవర్నర్ అమర్‌నాథ్‌రావు 2025-26 సంవత్సరానికి యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాల జిల్లా చైర్మన్‌గా జీల్కార్ విజయానంద్‌ను నియమించారు. ప్రస్తుతం లయన్స్‌క్లబ్ జోన్ చైర్మ న్‌గా ఉన్న విజయానంద్.. ఇందూర్ పూర్వ అధ్యక్షుడిగా పనిచేశారు. మత్తు పదార్థాల ద్వారా అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని సూచించారు.

## డాక్టరేట్ గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీతకు సన్మానం

పోతంగల్, జూన్ 15 : మండలంలోని జల్లాపల్లి ఫారానికి చెందిన డాక్టరేట్ గ్లోబల్ ఐకాన్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత ఎంఏ. హకీమ్‌ను స్థానికులు ఆదివారం అభినందించారు. హకీం పుట్టినరోజు సంద ర్భంగా మండలంలోని జల్లాపల్లిఫారంలో స్థానికులు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విల్సన్ హాజరై మాట్లా డారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆద ర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో ఎజాజ్ ఖాన్, కోటగిరి మాజీ ఎంపీటీసీ సలీం, అబ్దుల్లా, శంకర్, దేవీసింగ్, మాజీ సర్పంచ్ గౌతమ్, రాములు పాల్గొన్నారు.

## 9న దేశవ్యాప్త సమ్మె

ఖలీల్‌వాడి, జూన్ 15 : కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు వచ్చే నెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. నగరంలోని కోట గల్లీలో ఉన్న ఎన్ఆర్ భవన్‌లో కార్మిక సంఘాల సమావేశాన్ని ఆది వారం నిర్వహించారు. టీయూసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి సుధాకర్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఓమయ్య, సీఐటీయూ జిల్లా ప్రధా నకార్యదర్శి నూర్జహాన్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు భూమయ్య మాట్లాడుతూ.. 11 ఏండ్ల మోదీ ప్రభుత్వపాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగాయని, కానీ కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చి నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మొయినుద్దీన్, భూమేశ్, ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న రూరల్ ఎమ్మెల్యే

సారంగాపూర్, జూన్ 15 : మండలంలోని ముబారక్‌నగర్‌లో ఉన్న ఆర్‌బీవీఆర్ఆర్ పాఠశాల సొసైటీ ఎన్నికలు ఆదివారం నిర్వహిం చారు. ఈ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## నీట్‌లో ప్రతిభ చాటిన విద్యార్థినికి ఆర్థికసాయం

కోటగిరి/ రుద్రూర్, జూన్ 15 : కోటగిరి మండలకేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యాభ్యాసం చేసి, నీట్ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థిని నిఖితను కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం అభినందించారు. కోటగిరి మండల కేంద్రంలోని వినాయక్‌నగర్‌కు చెందిన నిఖిత నీట్‌లో ప్రతిభ చాటి, ములుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించడంపై పలు వురు అభినందించారు. సదరు విద్యార్థిని ఆర్థిక పరిస్థితి తెలుసు కున్న ట్రస్ట్ వ్యవస్థాపకుడు శశాంక్ సూచనల మేరకు ట్రస్ట్ ప్రతినిధి తరుణ్ సాయితేజ విద్యార్థిని తల్లిదండ్రులకు రూ.20 వేల చెక్కు అందజేశారు.

రుద్రూర్ మండలం రాయకూర్ గ్రామానికి చెందిన పేద విద్యార్థి సాయికుమార్ ఎంఎస్‌డబ్ల్యూ కోర్సు చదువుతున్నాడు. కోర్సు ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలు సుకున్న కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ట్రస్ట్ ప్రతినిధి కోనేరు తరుణ్ రూ. 10 వేలు సాయికుమార్‌కు అందజేశారు.

## నేడు దివ్యాంగుల సమావేశం

ఆర్మూర్‌టౌన్, జూన్15: పట్టణంలోని మార్కెట్ యార్డు కార్యా లయ ఆవరణలో సోమవారం దివ్యాంగుల సమావేశం నిర్వహిం చనున్నట్లు స్నేహ వికలాంగుల వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాం గులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

FORM No. 11 (Rile15)
(In the matter of Marriage Act)
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT BODHAN
H.M.O.P.No. 35 2024

Between:
Smt. Adsumilly Harika ... Petitioner
AND
Sri. Koduru Vamshi Krishna ....Respondents

To,
Sri. Koduru Vamshi Krishna, S/o Shiva Rama Krishna Rao, Aged about: 43 Years, Occupation: Business, R/o H.No. 15-26/1, Main Road, Kotageri Village and Revenue Mandal, Nizamabad Dist, Cell: 98488 57769.

Whereas on this the 05th of February, 2025 the above named petitioner filed petition for divorce U/S PETITION FILED UNDER SECTION 13 (IA)(IB)OF HINDU MARRIAGE ACT

You are hereby required to appear in the court on this the 7th day of July, 2025 at 10:30 A.M. this forenoon in person or by pleader duly instructed able to answer all material questions relating to the above proceedings.

And also take notice that in the default of you appearance on the above said day the issue will be settled and the petition will be heard and determined in your absence you shall also bring with you or send by your pleader any document which the petitioner desire to inspect and any document on which you intended to reply in support of your notice. You are required to file a written statement in the court on or before this the 07th day of July, 2025.

Given under my hand and the seal of the court on this the 10th day of June, 2025
Judge
// By order of the Hon'ble court //

## ధర్పల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్

ధర్పల్లి, జూన్ 15 : మండల కేంద్రంలో ఎస్సై రామకృష్ణ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి చలాన్లు విధించారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, పెండింగ్ చలాన్లు చెల్లిం చాలని వాహనదారులకు సూచించారు.

## రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు

జక్రాన్‌పల్లి, జూన్ 15 : రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతునేస్తం కార్యక్ర మాన్ని వీక్షించేలా మండలంలోని జక్రాన్‌పల్లి, అర్గుల్, కలిగోట్ గ్రామాల్లోని రైతువేదికలకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారిణి దేవిక ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులు వీక్షించి, వారి సందేహాలు నివృత్తి చేసుకోవడానికి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు అనుసంధానం చేసి నట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో మధ్యా హ్నం 3 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి వీటిని ప్రారం భిస్తారని తెలిపారు. రైతునేస్తం కార్యక్రమం ప్రతి మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## స్వచ్ఛందంగా రోడ్డును బాగుచేసుకున్న రైతులు



పొక్లెయిన్‌తో పైప్‌లు వేస్తున్న ఇరు గ్రామాల రైతులు

నవీపేట, జూన్15: నిజాంసాగర్ కాలువకు ఇరువైపులా ఉన్న రోడ్డు ఆక్రమణకు గురి కాగా కమలాపూర్-నారాయణపూర్ గ్రామాల రైతులు ఆదివారం పొక్లెయిన్‌తో రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. కమలాపూర్-నారాయణపూర్ గ్రామాల ప్రజలు ఇరిగేషన్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..నిజాంసాగర్ డీ/50/4/10 ఇరిగేషన్ కాలువ ద్వారా కమలాపూర్-నారాయణపూర్ గ్రామాలకు సాగునీరు సర ఫరా అవుతుంది. ఈ కాలువ ద్వారా పంట లకు నీరు అందుతుందా లేదా అని అధికా రులు పరిశీలనకు వచ్చేందుకు కాలువకు రెండు వైపులా 30 ఫీట్ల వెడల్పుతో రోడ్డును గతంలో వేశారు. ప్రస్తుతం ఆరోడ్లను పలు వురు రైతులు ఆక్రమించడంతో ఇరుకుగా మారింది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చేందుకు కూడా ఇబ్బందిగా మారింది. ఇరు గ్రామాల రైతులు ఇటీవల ఇరి గేషన్ ఈఈ బాల్‌రాం దృష్టికి తీసుకెళ్లారు. రైతులే స్వచ్ఛందంగా సొంత ఖర్చుతో రోడ్డును బాటు చేసుకోవాలని ఈఈ సూచిం చారు. దీంతో రెండు గ్రామాల రైతులు రోడ్డును సొంత ఖర్చులతో తాత్కాలికంగా బాగు చేసుకున్నారు. ఈ రోడ్డును పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయించాలంటే రూ.20 లక్షల వరకు ఖర్చు అవుతుందని, ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరారు.

## వ్యాయామ పరికరాలు మంజూరు

రెంజల్, జూన్ 15: నీలా గ్రామానికి హనుమాన్ వ్యాయామ పరికరాలు మంజూరైనట్లు మాజీ వైస్ ఎంపీపీ క్యాతం యోగేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎంపీ అర్వింద్‌ను కలిసి యువత కోసం వ్యాయామ పరికారాలను అందజేయాలని విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. పలు గ్రామాల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

## విద్యుదాఘాతంతో గేదెమృతి

మోర్తాడ్, జూన్ 15: ఏర్గట్ల గ్రామ శివారులో ఎల్లమ్మ చెరువు కట్ట సమీపంలో విద్యుత్ వైర్లు ఇటీవల తెగికింద పడ్డాయి. మేతకు వెళ్లిన మునిమాణిక్యం శ్రీనివాస్ అనే రైతుకు చెందిన గేదె ఆ తీగలకు తగిలి విద్యుదాఘాతంతో మృతి చెందిందని పశువైద్యాధికారి రాజ్యలక్ష్మి ఆదివారం తెలిపారు. గేదె విలువ సుమారు రూ.80వేల వరకు ఉంటుందని తెలిపారు.

### పిచ్చి మొక్కల తొలగింపు

ఆర్మూర్‌టౌన్,జూన్15: పట్టణంలోని నాగలింగేశ్వర ఆల యంలో స్వచ్ఛ భారత్ మహాత్మా సేవా సంస్థ ఆధ్వ ర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఆదివారం నిర్వహిం చారు. నాగలింగేశ్వర ఆలయం ఆవరణలోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు.

## వెల్మల్‌లో శాఖాహార ర్యాలీ..

నందిపేట్, జూన్ 15: మండంలోని వెల్మల్ గ్రామంలో పీఎస్ఎస్ఎం పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శాఖాహార ర్యాలీ ఆది వారం నిర్వహించారు. మున్నూరుకాపు సంఘంలో ఏర్పాటు చేసిన ధ్యాన జ్ఞాన కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్లు మాట్లాడారు. పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ సాయికృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు మామిడి లక్ష్మా రెడ్డి, ప్రధాన సలహాదారులు బొడ్డు దయానంద్, సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ధర్పల్లి/ ఇందల్వాయి, జూన్ 15 : ఈనెల 5వ తేదీ వరకు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని ధర్పల్లి, ఇందల్వాయి మండలాల వ్యవసాయాధికారులు వెంక టేశ్, శ్రీకాంత్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో సూచిం చారు. పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌పుస్తకం జిరాక్స్‌తో కూడిన పూర్తి వివరాలను ఈనెల 20వ తేదీలోగా ఏఈవోలకు అందజేయాలని సూచించారు. ఇదివరకే రైతుభరోసా పొందుతున్న రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు.



బోధన్‌లోని ఆచన్‌పల్లికి చెందిన కొప్పుల హరిబాబు ఆదివారం ఫాదర్స్ డే సందర్భంగా తన తండ్రి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం హనుమాన్ ఆలయానికి రూ.లక్షా పదహారు విరాళంగా ఇచ్చారు. తన సోదరుడు నాయుడు శ్రీనివాస్, తల్లితో కలిసి ఆలయ కమిటీకి అందించారు. - బోధన్, జూన్ 15

## దళిత రత్న అవార్డు గ్రహీతకు సన్మానం



అవార్డు అందజేస్తున్న రాంచందర్

నవీపేట, జూన్ 15: అంబేద్కర్ జయంతి ఉత్సవాలు 2025తో భాగంగా అందజేస్తున్న దళిత రత్న అవార్డుకు మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన పెద్దోళ్ల పోశెట్టి(బుజ్జి) ఎంపికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ మాల సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాంచందర్, మాల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సక్కి గంగాధర్ దళిత అవా ర్డును ప్రదానం చేసి శాలువా పూల మాలలతో సన్మాంచారు.

SUMMONS FOR SETTLEMENT OF ISSUES
IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE AT BODHAN
OS No. 78 of 2024

Between:
Sri. Movva Ramakrishna ... Plaintiff
AND
Smt. Movva Rajyalaxmi and 6 others ...Defendants No. 1 to 7

To,
Sri. Rimmalapudi Veera Sai Prathap S/o. Rambabu, Caste: Hindu, aged about 26 years, Occ: Student, R/o. H. No. 3-60, Velagathodu Village of Mandapeta Mandal, Dist. Kona Seema, Andhra Pradesh-533340. .....Defendant No.6

Sri. Rimmalapudi Veera Manikanta S/o. Rambabu, Caste: Hindu, aged about 25 years, Occ: Student, R/o. H. No. 3-60, Velagathodu Village of Mandapeta Mandal, Dist. Kona Seema, Andhra Pradesh-533340. .....Defendant No.7

Whereas the above-named plaintiff has instituted a suit against you **Partition and separate possession** of the ancestral joint Hindu undivided family properties described as Schedule "A, B, C and D" in the plaint, which is pending before the Hon'ble Court of the **Additional Junior Civil Judge at Bodhan,** in **O.S. No. 78 of 2024,** you are hereby summoned to appear before the said Court in **person or through a duly authorised pleader** capable of answering all material questions relating to the suit on **03-07-2025 at 10:30 A.M.** You are also directed to **produce on the said date all documents** upon which you intend to rely in support of your defence.
Take further notice that if you fail to appear on the said date, the suit will be heard and decided in your absence.
// By order of the Hon'ble court //

## కోనాసముందర్ వీడీసీ ఎన్నిక

మోర్తాడ్, జూన్ 15: కమ్మర్‌పల్లి మండలం కోనాసముం దర్‌లో నూతన గ్రామ అభివృద్ధి కమిటీని ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెల గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా శెట్టిపల్లి గంగాధర్, కోశాధికారిగా కంతి గంగాధర్, సలహాదారులుగా సామబాపురెడ్డి, కాలే రురాజేశ్వర్, చిలమెల గంగాధర్ ఎన్నికయ్యారు.

## ఉచిత వైద్యశిబిరం

ఇందల్వాయి, జూన్ 15 : మండలంలోని తిర్మన్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం డాక్టర్ కిరణ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. సంతానం లేని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులపై ఆరోపణలు సరికాదు: ఎస్సై

భీమ్‌గల్, జూన్ 15: పోలీసులపై ఆరోపణలు చేయడం తగదని ఎస్సై జి.మహేశ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాలు మేరకు.. భీమ్‌గల్ మండలంలోని రూప్లాతండాకు చెందిన గుగు లోత్ రాము హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. అతను శుక్ర వారం పూజ ఉందని ఇంటికి వచ్చాడు. ఆయన తండ్రి గుగులోత్ బీను మద్యం మత్తులో తన తల్లి, చెల్లిపై విచక్షణా రహితంగా దాడి చేస్తున్నాడని డయల్ 100కు రాము ఫోన్ చేశాడు. పోలీసులు వెళ్లి ఆయన తండ్రిని అదు పులోకి తీసుకున్నారు. రాము భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందు కురాగా ఆ ఫిర్యాదును తీసుకోవద్దని, ఫిర్యాదు చేసేందుకు వచ్చిన రామును, అతని తల్లిని, చెల్లిని స్టేషన్ నుంచి బయటికి పంపాలంటూ బీను నానా హంగామా చేశాడు. నిందితుడు బీనును పోలీసులు కొట్టలేదని ఎస్సై పేర్కొ న్నారు. కానీ నిందితుడు పోలీసులపై దుష్ప్రచారం చేస్తున్నాడని ఎస్సై తెలి పారు. అతని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

### పోలీసులు కొట్టారంటూ సీపీ కార్యాలయానికి..

వినాయక్‌నగర్, జూన్15: భీమ్‌గల్ పోలీసులు తనను కొట్టారంటూ గుగు లోత్ బీను ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లాడు. సీపీ కార్యాలయం బయట ఉన్న బీను వద్దకు స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ శ్రీశైలం వెళ్లి వివరాలు అడిగారు. తనకు, తన కొడుకుకు మధ్య ఇంటి విషయంలో శనివారం గొడవ జరిగిందని, తాను భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా అక్కడ తనను పోలీసులు కొట్టారని సీపీకి ఫిర్యాదు చేసేందుకు వచ్చా నని బీను పేర్కొన్నాడు. సీపీ అందుబాటులో లేరని, మొదట దవాఖానలో చికిత్స చేయించుకోవాలని సీఐ నచ్చజెప్పడంతో అక్కడి నుంచి నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానకు వెళ్లాడు.

## స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో..



యువతిని సన్మానిస్తునన పూర్వ విద్యార్థులు

మాక్లూర్, జూన్15: మండలంలోని గుత్ప జడ్పీహెచ్ఎస్‌లో 10వ తరగతి చదివిన 1992-93 బ్యాచ్ విద్యార్థిని అఖిలారెడ్డి ఇరిగేషన్ ఏఈ, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఉద్యోగాలు సాధించింది. దీంతో ఆమెను అదే బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సన్మానించారు. చింత మల్లారెడ్డి, మా ఊరి రాజేందర్, మహ్మద్ షావూర్ దిన్, అహ్మద్ పాషా పాల్గొన్నారు.

sf | సుందరం హోమ్
నమోదిత కార్యాలయం: నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై-600 002.
కార్పొరేట్ కార్యాలయం: సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.
శాఖ కార్యాలయం: ఇం.నెం.5-5-76, 2వ అంతస్తు, పద్మావతి కాంప్లెక్స్, కలీల్‌వాడి, నిజామాబాద్-503001, ఫోన్: 08462-220224.

డిమాండ్ ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద)

SARFAESI యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు దిగువ తెలిపిన బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మీ ఇరువురిని/అందరిని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు సంక్రమించిన అన్ని లేదా ఏవైనా అధికారాలను వినియోగించుకుని ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు & చిరునామా | ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.) | సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|
| 1 | శ్రీ కృష్ణగౌడ్ గొల్లపల్లి (రుణగ్రహీత), శ్రీమతి విజయ లక్ష్మి గొల్లపల్లి (సహ-రుణగ్రహీత) నెం.3-9-6/1, కోటగల్లి, నిజామాబాద్-503001. | ఫైల్ నెం. NZB20160090 బకాయి మొత్తం (28.05.2025 నాటికి) రూ. 3,30,830/- (మూడు లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ముప్పై రూపాయలు మాత్రమే) + వాస్తవ చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర చార్జీలు. | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నిజామాబాద్, రోటరి నగర్ వద్ద గల బ్లాక్ నెం.14, వార్డ్ నెం.10లో గల నిజామాబాద్ మండలం మరియు జిల్లా, నిజామాబాద్ శివారులోని సర్వే నెం.లు 1511/ఎ మరియు 1512/ఎలో గల ఖాళీ ప్లాట్ నెం. 201 పార్ట్‌లో నిర్మించబడిన, మున్సిపల్ ఇంకా కేటాయించబడలేదు, ఖాళీ ప్రదేశంతో కొత్తగా నిర్మించబడిన ఆర్‌సిసి రూఫ్డ్ సగం పూర్తయిన నివాస ఇల్లు, **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.202, దక్షిణం: 33-0'' వెడల్పు రోడ్, తూర్పు: ప్లాట్ నెం.227, పడమర: ప్లాట్ నెం.201 పార్ట్ మరియు ప్లాట్ నెం.201 పార్ట్. టైటిల్ డీడ్ నం. 2605/2016, ఎస్‌ఆర్ఓ నిజామాబాద్ ఆర్ఓలో మరింత వివరంగా మరియు విపులముగా పేర్కొనబడింది. |

నోటీస్ తేది: 28.05.2025
సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి.

భీమ్‌గల్ మండలంలోని పల్లికొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో 2002-03 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. పూర్వ గురువులను సన్మానించారు. అనంతరం సహ పంక్తి భోజనాలు చేశారు. సిరికొండ మండలంలోని పెద్దవాల్గోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదేపాఠశాల 2012-13 బ్యాచ్ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ గురువులను సన్మా నించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాలలో 20ఏండ్ల క్రితం బీఏ పూర్తి చేసిన విద్యార్థుల సమ్మేళనం అదే కళాశా లలో నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. - భీమ్‌గల్/సిరికొండ/ఖలీల్‌వాడి, జూన్ 15



గిరిరాజ్ కళాశాల 2002-05 బ్యాచ్ బీఏ విద్యార్థులు



పల్లికొండలో ఎస్సెస్సీ 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



పెద్దవాల్గోట్‌లో 2012-13 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు

## వైద్యశిబిరానికి స్పందన

మోర్తాడ్/నందిపేట్, జూన్ 15: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఆదివారం సిరి పిల్లల దవాఖాన, తెలంగాణ ఉపా ధ్యాయసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లల వైద్యశిబి రంలో పిల్లల వైద్యనిపుణుడు చిలుక చైతన్య 80 మంది చిన్నారులకు వైద్యపరీక్షలు చేసి మందులు అంద జేశారు. అనంతరం డాక్టర్‌ను పద్మ శాలీసంఘం, తెలంగాణ ఉపాధ్యా యసంఘం ఆధ్వర్యంలో సన్మానిం చారు. నందిపేట్ మండలంలోని హనుమాన్ గల్లీలో జిల్లా కేంద్రం లోని శ్రీ దత్త మల్టీ స్పెషాలిటీ దవా ఖాన ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.